మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## జనావాసాల్లో కొండ చిలువ ప్రత్యక్షం



జనావాసల్లోకి వచ్చిన కొండ చిలువ

**బెజ్జంకి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాగిల్లాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల అవరణలో బుధవారం రాత్రి సమయంలో కొండచిలువ సంచరించగ స్థానికులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అటవీశాఖ అధికారి మల్లేశం కొండచిలువ ప్రత్యేక్షమైన స్థలా నికి చేరుకోని కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. కొండచిలువ పది అడుగుల పొడువు, 25 కిలలో వరకు బరువు ఉందని తెలిపారు. ఈ మేరకు అయన మాట్లాడుతూ గాగిల్లాపూర్ గ్రామ సమీపంలో వాగు ఉండడంతో నీటి ప్రవాహానికి కొట్టుకురావచ్చని గ్రామస్తులు ఎలాంటి భయాం దోళనలకు గురికావొద్దన్నారు. జనావాసాల్లోకి వణ్యప్రాణులు వచ్చినప్పుడు చంపకుండా 9949540908కు సమాచారం అందించాలని ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటానని తెలిపారు.

## సిఎం కెసిఆర్‌ను కలిసిన కాశీనాథ్



ఢిల్లీలో బిఆర్ఎస్ ప్రారంభోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ కాశీనాథ్

**అల్లాదుర్గం, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను టెలికమ్ అడ్వైజర్ సభ్యుడు, మాజీ ఎంపీపీ డి కాశీనాథ్ మర్యాదపూర్వకంగా గురువారం నాడు ఢీల్లీలో కలిశారు. ఢీల్లీలో ముఖ్య మంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు వెళ్లగా మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం నుండి టెలికమ్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీపీ దూదగొండ కాశీనాథ్ ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి వెళ్ళిన సందర్భంగా సిఎం కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా నూతన బిఆర్ఎస్ కార్యాలయ భవనంలో సిఎంను కలవడం జరిగింది.



మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తదితరులు

## అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**నర్సాపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ పరిశీలించారు. నర్సాపూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపాలిటీ భవన నిర్మాణ పనులను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును. వైకుంఠధామం, డిఆర్‌సిసి షెడ్, గ్రంథాలయ భవనం, వాక్ ప్లాంటేషన్ పనులను వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిద విభాగాల అధికారులచే ముసాయిదా బడ్జెట్ పై పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ అబివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి ఈ అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట్ గోపాల్, పంచాయ తీరాజ్ డిఈ రాధికా, ఏఇ స్వామిదాస్, మండల తహాశీల్దార్ ఆంజనేయులు, మున్సిఫల్ ఏఇ కృష్ణయ్య, మున్సిఫల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ముమ్మాటికీ బిఆర్ఎస్ కొవార్టే



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు నాగరాజు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ముమ్మాటికీ బిఆర్ఎస్ కోవార్టు అని వెంటనే అతనిపై అధిష్టానం తగు చర్యలు తీసుకోవాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు కోరారు. గురువారం సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. మాజీ డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహపై నర్సారెడ్డి అనుచరులు అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు గత ఎన్నికల్లో కెసిఅర్‌కు సలాండర్‌యై ప్రచారం చేయకుండా కెసిఅర్ గెలుపుకు పరోక్షంగా సహకరించారని అరోపించారు. తన అనుచరులతో కలిసి బిఅర్ఎస్‌లోకి వెళ్లి గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీని భ్రష్టుపటించారని మండిపడ్డారు. తిరిగి మళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరి డీసీసీ అధ్యక్ష పదవి చేపట్టి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ పార్టీకి తీరని నష్టం చేస్తున్నారని అరోపించారు. పార్టీలోని కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో తన కూతురితో జడ్పీటిసిగా నామినేషన్ వేయించి తిరిగి ఎందుకు ఉపసంహారించుకున్నారో అందరికి తెలుసునన్నారు. జిల్లాలో నర్సారెడ్డి కెసిఅర్, హరీష్‌రావుల కనుసన్నల్లోనే పని చేస్తున్నాడని అరోపించారు. వెంటనే డీసీసీ అధ్యక్ష పదవి నుంచి నర్సారెడ్డిని తప్పించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మీసం మహేందర్, సందబోయిన పర్శరాములు, ఉడుత జయంత్, గణేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ఆర్టీసి మజ్దూర్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా శాఖయ్య

**కౌడిపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా నర్సాపూర్ డిపోకు చెందిన ఎడిసి మటూరి శాఖయ్యను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మజ్దూర్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల నర్సాపూర్ డివిజన్ ఆర్టీసి మజ్దూర్ యూనియన్ నాయకులు గురువారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాడు హైదరాబాద్ రిజినల్ డిపో వద్ద నిర్వహించిన ఎన్నికల్లో ఎడిసి శాఖయ్యను సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకోవడం చాల సంతోషంగా ఉన్నట్లు పలువురు ఆర్టీసీ కార్మికులు తెలిపారు. కాగా నూతనంగా ఎన్నికైన శాఖయ్య మాట్లాడుతు ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూనే, కార్మికుల సమస్యల పరిషా ్కరాన్నికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ డివిజన్ పరిధిలో పనిచేసే ఆర్టీసి కార్మికులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సిఎం కెసిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**మిరుదొడ్డి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఢిల్లీలో బిఅర్ఎస్ జాతీయ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసిన సందర్భంగా గులాబీ బాస్, సిఎం కెసిఅర్‌కు బిఅర్ఎస్ రాష్ట్ర కార్యదర్శులు బక్కి వెంకటయ్య, వేలేటీ రాధాకృష్ణశర్మ, దేవి ప్రసాద్‌లు గురువారం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని సిఎం కెసిఅర్ అధికారిక నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించారు.



సిఎం కెసిఆర్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## హుస్నాబాద్ మార్కెట్ కమిటీ నియామకంపై

# భగ్గుమంటున్న నేతలు

### మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రజని నియామకం..?
### - రాజీనామా దిశగా బిఆర్ఎస్ శ్రేణులు

**హుస్నాబాద్, డిసెంబర్15, ప్రభాతవార్త**

హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీకి పాలకవర్గం నియామకానికి గ్రీన్‌సిగ్నల్ పడిందో లేదో అపుడే బిఆర్ ఎస్ పార్టీ శ్రేణుల్లో అపశృతి మొదలయింది. హుస్నాబాద్ మార్కెట్‌కమిటీకి నాలుగవమారు నూతన చైర్మన్‌గా ఎడబోయిన రజని పేరును హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ ఖరారు చేసి ప్రభుత్వానికి నియామకం ఉత్తర్వుల కోసం పంపించడం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఈ నేపథ్యంలో ఎడబయిన రజని కుటుంబానికి ఇది మూడవ మారు మార్కెట్ పదవిని కట్టబెట్టడం అని పార్టీ శ్రేణులు గుస్సాకు దిగుతున్నాయి. తెలంగాణ ఆవిర్భావం అనంతరం అధికారం చేపట్టిన ముఖ్యమం త్రి కెసిఆర్ మొదటిసారిగా ఎడబోయిన తిరుపతిరెడ్డి, తిరిగి పదవీకాలం ముగిసాక. రెండవమారు దళితవర్గానికి చెందిన లింగాల సాయిలు, మూడవారు బిసి కులానికి చెందిన వెనకబడిన తరగతులకు కట్టబెట్టే క్రమం లో కాంగ్రెస్ పార్టీ నుండి అప్పటి టిఆర్ఎస్ పార్టీలో చేరి న కాసర్ల అశోక్‌బాబు పదవి అలంకరించింది. ఈ నేపథ్యం లో తెలంగాణ ఉద్యమంలో కడసారి వరకు పోరాటం చేసిన పార్టీ శ్రేణులను ఏమాత్రం పట్టించుకోకుండా వెనక బడిన తరగతులకు అవకాశం కల్పించకపోవడంపై పార్టీ లోని బిసి, అణగారిన కులాలైన ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు చెందిన పార్టీ శ్రేణులు తీవ్ర మనోవేదనకు గురవుతూ పార్టీలో ఎంత చాకిరి చేసినా తమకేం పదవులు దక్కడం లేదని ఇక పార్టీ శ్రేణుల నుండి అందిన సమాచారం మేరకు వైదొలిగే ఆలోచనలు చేస్తున్నట్లు వినికిడి. టిఆర్ఎస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌గా ఎదిగేంతవరకు సైతం తాము నమ్ముకున్న తెలంగాణ పార్టీ కేవలం అగ్రవర్ణాలవారి ప్రోత్సహానికే ఇస్తుందని మండిపడుతున్నారు. నిమినేటెడ్ పద్దతిన అణగారిన వారితో పాటు వెనుకబడిన తరగతులు, మైనార్టీలకు ఈ పదవులు కేటాయించకుండా 'రొక్కం' పెట్టుకుని గెలిచే సత్తా కలిగిన వారికి సైతం ఈ పుక్కడు పదవులను కట్టబెడితే ఎలా అని క్యాడర్ ప్రశ్నిస్తోంది. ఇంకా ఎందుకు తాము పార్టీలో మసలుతూ ఊడిగం చేసేందుకేనా అని ప్రశ్నిస్తున్నారు. ఎంతో సౌమ్యుడిగా పేరొందిన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్‌ను తీవ్ర ఒత్తిడికి గురరి చేసి ఇతరుకు పదవి దక్కకుండా చేస్తున్న అగ్రవర్ణాల కుట్రలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇటీవలి వరకు పదవిని కట్టబెట్టే సమయం వరకు తిరుపతిరెడ్డి బార్యకు పదవిని ఇస్తూ మీ కార్యవర్గాన్ని నియమించుకుపే కూర్పు చేసుకోమని చెప్పేవరకు కూడా తమకేమీ తెలియదని పార్టీ శ్రేణులు అవాక్కవుతున్నాయి. శాసనసభ్యులు సతీష్‌కుమార్ ముందుగా పార్టీ శ్రేణితో మాట్లాడకుండా ఏకపక్షంగా వారికోసం నిర్ణయం తీసుకోవడం వెనక అసలు మతలబు ఏందని పార్టీ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ఇది కేవలం హుస్నాబాద్ పార్టీలోని కిందిస్థాయి కార్యకర్తల వరకే కాకుండా పార్టీలో పార్టీ ముఖ్య పదవులను చక్కబెట్టేవారిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడానికి ముందే పార్టీ శ్రేణులను పార్టీ నాయకత్వం బుజ్జగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో హుస్నాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీలో చీలికలు తప్పని పరిస్థితి నెలకొంటోంది. ఇదే కాకుండా అక్కన్నపేట మండలానికి చెందిన వ్యక్తికి హుస్నాబాద్ జడ్పీటిసి సభ్యునిగా అవకాశం కల్పించి ఇక్కడ సామాన్యులైన పార్టీ శ్రేణులు పార్టీ పేరు చెప్పుకుని కొద్దోగొప్పో ఖర్చు చేసి విజయం సాధించే అవకాశాలున్నా అది కూడా లేకుండా చేశారని పార్టీక్యాడర్ తీవ్రంగా మదనపడుతోంది.



హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ ముఖచిత్రం

## ప్రతి నెల సరుకులు పారదర్శకంగా అందించాలి

### కలెక్టర్ రేషన్ డీలర్లకు ఆదేశాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రతి నెల లబ్ధిదారులకు నెల నెల సరుకులు అత్యంత పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ రేషన్ డీలర్లను అదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం చౌక ధరల దుకాణం-15ను జిల్లా కలెక్టర్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ కూడ ప్రకాష్‌ను చౌక ధరల దుకాణం ద్వారా ఎంత మందికి లబ్ధి చెకురుతుందని అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాపులో ఎలాంటి సదుపాయాలు ఉన్నాయి.. సరుకులు పంపిణీ చేసే విధానం నెల వారిగా ఎంత స్టాక్ వస్తుంది ఎంత వెళ్తుందని రికార్డులు, మిషన్ పనితీరు ఇతర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో 600 పైగా రేషన్ కార్డులు ఉన్నాయని ముందుగా రేషన్ ఈ-పాస్ మిషన్‌లో రేషన్ కార్డు నంబర్ నమోదు చేసి రేషన్ దారుని వెలి ముద్రతో మిషన్‌లో వివరాలు పూర్తిగా రాగానే రేషన్ సరుకులు అందించడం జరుగుతుందని డీలర్ కూర ప్రకాష్ కలెక్టర్‌కు వివరించారు. నెల వారిగా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లబ్దిదారులకు రేషన్ సరుకులు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ తూకం వేసే మిషన్‌లో బియ్యం బస్తాను పెట్టించి బరువును చూశారు. తూకం మిషన్‌కు తునికల కొలతల శాఖ వేసిన సీల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ దుకాణం అత్యంత ముఖ్యమైనదని రేషన్ ఈ-పాస్ మిషన్ దుకాణం యొక్క పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వ అధికారులు తనిఖీకి వస్తారని కాగితాలలో కాకుండా రేషన్ ఈ-పాస్ మిషన్‌లోని అన్‌లైన్ వివరాలు మాత్రమే చూపించాలన్నారు. చెత్త చెదారం, పాత డ్రమ్ములు ఉండకుండా ఎలుకల మిగత పురుగుల రాకుండా మాత్రలు వేయాలన్నారు. లబ్దిదారులకు తాగునీటి వసతి కల్పించాలన్నారు. అయన వెంట అర్డీఓ అనంతరెడ్డి, డిఎస్ఓ హరీష్, అర్బన్ తహశీల్దార్ విజయాసాగర్ తదితరులు ఉన్నారు.



రేషన్ షాను దుకాణాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

## 120 మైక్రాన్‌ల కన్నా తక్కువ మందం ఉండే ప్లాస్టిక్ నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ : ముజామిల్‌ఖాన్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** 2023 జనవరి 1 నుంచి 120 మైక్రాన్‌ల కన్నా తక్కువ మందం ఉండే ప్లాస్టిక్‌ను నిషేధి ంచడం జరిగిందని ప్లాస్టిక్ నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అధికారులను అదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధ్వర్యంలో జిల్లా స్థాయి బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో 41ప్రభుత్వ, 230 ప్రైవేటు అసుపత్రులు ఉన్నాయని వాటి నుంచి వెలువడే జీవ వ్యర్థ పదార్దాలు చాలా హానికరమైనవని వాటిని నాలుగు విభాగాలుగా జీవ శరీర వ్యాప్త పదార్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, గ్లాస్ వ్యర్థాలు పదునైన నీడిల్స్, సీజర్స్ తదితర వాటిని అసుపత్రుల్లో వేర్వేరుగా చేసి చిన్నకోడూరు వద్ద గల జియో వ్యర్థ పదార్థాల శుద్దికరణ ప్లాంటుకు తరలించాలన్నారు. వైద్య అరోగ్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. పశువైద్యశాలల నుంచి వెలువడే జీవవ్యర్థ పదార్థాలను కూడా క్రమ పద్దతిలో శుద్దీకరణ చేయాలన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం జనవరి 1 నుంచి 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్‌ను ఉపయోగించడం నిషేధించడం జరిగిందన్నారు. జిల్లాలో మున్సిపాలిటీలలో మున్సిపల్ అధికారులు, గ్రామాల్లో ఎంపిడిఓలు ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగించడకుండా చైతన్యం తేవాలన్నారు. జనవరి 1 నుంచి నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానాలు విధించాలన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ రవీందర్, అధికారులు గోపాలరావు, దేవకీదేవి, కాశీనాథ్, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరుకు త్వరలో పోలీస్ స్టేషన్

### స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందిన తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెరుగైన శాంతిభద్రతలను అందించాలన్న సమున్నత లక్ష్యంతో కొల్లూరు పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు 191 సర్వే నెంబర్లు పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్థల పరిశీలన చేయడం జరిగిది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అంతర్జాతీయ స్థాయి ఐటి పరిశ్రమలతో పాటు ఆధునిక ఆంగ్ల గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. ఇందుకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయిలో కూడిన భద్రతను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొల్లూరు పరిధిలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయించిందని తెలిపారు. అతి త్వరలో స్థలాన్ని ఎంపకి చేసి, స్టేషన్ ఏర్పాటు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ మంజూరు పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, తాహసిల్దార్ దశరత్ నాయక్, సీఐ సంజయ్, మాజీ ఎంపీటీసీ నరసింహా తదితరులు పాల్గొన్నారు.



కొల్లూరులో పోలీస్ స్టేషన్ నిర్మాణానికై స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, సంబంధిత అధికారులు

## అన్నదమ్ముల మధ్యఘర్షణ

### తమ్ముని చేతిలో అన్న హతం



అన్నదమ్ముల మధ్య ఘర్షణలో మృతి చెందిన పోచయ్య

**హత్నూర డిసెంబరు 15, ప్రభాతవార్త:** హత్నూర మండలం రెడ్డిఖనాపూర్ గ్రామంలో గురువారం ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షనలో ఒకరు మృతి చెందారని హత్నూర ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. తమ వ్యవసాయ పోలంవద్ద నీటిపైపుల గురించి రెడ్డిఖానాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు నీరుడి పోచయ్య, నీరుడి శ్రీనివాస్‌లు ఇద్దరి మధ్య మాట, మాట పెరిగి ఘర్షనకు దారి తీసిందని అన్నారు. ఇద్దరి మధ్య ఘర్షనలో అన్న అయిన నీరుడి పోచయ్యకు బలమైన దెబ్బతగలడంతో పోచయ్య అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. మృతుని భార్య పిర్యాదు మేరకు కెసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూనానమని ఎస్ఐ తెలిపారు. ఇద్దరి మధ్య వీరికి పాత కక్షలు లేవని అన్నారు.

## కాసాలలో ఆటకెక్కిన ప్రభుత్వ భూపంపిణీ

**హత్నూర డిసెంబరు 15, ప్రభాతవార్త:** హత్నూర మండలంలోని 33 రెవెన్యూ గ్రామాలలో అధిక విసీర్ణం కలిగిన మూడవ గ్రామం కాసాల రెవెన్యూ గ్రామం. కాసాల పరిధిలో మొత్తం 3662 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. ఇందులో సుమారు ఎనిమిది వందల ఎకరాలు ప్రభుత్వ భూమీ ఉంది. గ్రామం పరిధిలోని ప్రభుత్వ భూమీని అధికశాతం, స్థానికంగా భూమిలేని పేదలకు అందజేసేందుకు అసైన్‌మెంట్ కమీటి ద్వారా గ్రామంలోని పేదలకు కెటాయించారు. కెటాయించిన అసైన్డ్ భూములలో లబ్దిదారులు వ్యవసాయ సాగుపనులు చేపట్టారు. ఇక్కడి ప్రభుత్వ భూములలో వారి ఆర్థిక అభివృద్ధికి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కొందరికి నిధులు కెటాయించి భూముల అభివృద్ధికి నిధులు కెటాయించి భూమీని అభివృద్ధి చేశారని స్థానికులు తెలిపారు. అయా భూములలో వ్యవసాయ బోర్లు వేయడంతో పాటు అవసరమైన విధ్యుత్ సామగ్రిని అందజేశారుని అన్నారు. వ్యవసాయానికి సాగునీటి అవసరాలు చేకూరడంతో రైతులు ఉత్సాహంగా ప్రభుత్వ కెటాయించిన భూములలో వ్యవసాయం సాగుచేశారు. మొదట్లో ప్రభుత్వ భూములలో రైతులు చేపట్టిన సాగు లాభసాటిగా సాగిందని అన్నారు. రాను, రాను వ్యవసాయం భూములలో సాగునీటికి అవసరమై సౌకర్యాలు తుగ్గుముఖం పట్టడంతో వ్యవసాయ దిగుబడులు తగ్గుతుండటంతో సాగువిస్తీర్ణం తగ్గుతూ వచ్చిందని తెలిపారు.

కొందరు వ్యవసాయాం పై ఆసక్తి చూపక పోవడంతో కొన్ని వ్యవసాయ భూమలు సాగుకు నోచుకోలేకపోయాయి. ప్రస్తుతం అసైన్డ్ భూములలోని లబ్దిదారుల అవసరాలను అసరాగా చేసుకు ్న కొందరు అసైన్డ్ చేసిన భూములను కొనుగోలు చేసినట్లు స్థానికులు తెలిపారు. కాసాల గ్రామం పరిధిలోని సర్వేనెంబర్‌లో 336, 474,485 సర్వేనెంబర్లు అధిక వీస్తీర్ణం కలిగి ఉన్నాయి. ఈ మూడు సర్వే నెంర్లలో కలిసి సుమారు నాలుగు వందల ఏకరాల ప్రభుత్వ భూమీ ఉండగా, 474 సర్వేనెంబర్ లో 150 ఎకరాలు ప్రభుత్వ భూమీ, 485 సర్వే నెంబర్‌లో 120 ఎకరాలు ప్రభుత్వ భూమీ ఉంది. 336 సర్వేనెంబర్‌లో185 ఎకరాల ప్రభుత్వ భూమీ ఉంది. పేదకు పంపిణి చేసిన ప్రభుత్వ భూమీలో, అధికశాతం భూమీలో క్రయ విక్రయాలు జరిగి, ప్రభుత్వం నిభంధనలకు విరుద్దంగా ఇతరుల ఖబ్జాలో ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాసాల రెవెన్యూ విస్తీర్ణం చాల దూరం వరకు విస్తరించి ఉంది.

కాసాల గ్రామంతో పాటు దౌల్తాబాద్ ఆర్టీసి బస్టాండ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చౌరాస్తాలోని అంబేద్కర్ విగ్రహం, తెలంగాణతల్లి విగ్రహం వరకు మరియు దేవులపల్లి గ్రామం సమీపంలోని, సుగుణ పౌల్ట్రి, పాలిప్లాస్టర్ వంటి పరిశ్రమలు కాసాల రెవెన్యూ పరిధిలోకి వస్తాయని స్థానికులు తెలిపారు. సర్వేనెంబర్ 336, దౌల్తాబాద్‌లోని ఆర్టీసి బాస్టాండ్ నుండి కాసాల గ్రామంకు వెళ్ళే ప్రధాన రహదారిని అనుకొని ఉండటంతో, వ్యవసాయా, వ్యవసాయోతర అవస రాలకు అనుగుణంగా ఉండటంతో ఇక్కడి భూములకు డిమాండ్ ఉంది. 336 సర్వేనెంబర్‌లో గ్రామానికి చెందిన పేదలైన ఏస్సీ, బిసిలకు, మాజీ సైనిక ఉద్యోగులకు అసైన్‌మెంట్ కమీటి ద్వారా భూములు కెటాయించారు. అసైన్‌మెంట్ కమీటి ద్వారా భూములు కెటాయించిన లబ్దిదారుల జాబితాకు ప్రస్తుతం ఉన్న జాబితాలో చాల వ్యత్యాసాలు ఉన్నాయని స్థానికులు పలువురు ఆరోపించారు.

## నలుగురు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్15 ప్రభాతవార్త:** మెదక్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా నలుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ అధ్యక్షతన కార్యాలయంలోని సమావేశ మందరింలో అత్యవసర సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు నామినేషన్లు దాఖలు చేయగా ఇద్దరు సభ్యులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాగా మున్సిపల్ కౌన్సిల్ మందుగుల గంగాధర్, గూడూరి అనూష అరవింద్‌గౌడ్, గండిబోయిన పాలిన్ రత్న కిరణన, సయ్యద్ ఉమర్ మోహియోద్దీన్‌లను ఏకగ్రావంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

